జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా గోపరాజు

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడిగా బ్రహ్మాండభేరి గోపరాజు, కార్యదర్శిగా ఎం రవీంద్రబాబు ఎన్నికయ్యారు. మొత్తం 9 డైరెక్టర్స్ పోస్టులకు గురువారం ఎన్నికలు నిర్వహించగా, నాన్ అలాటీ ప్యానెల్ నుంచి ఆరుగురు అభ్యర్థులు గెలుపొందారు. కోశాధికారిగా భీమగాని మహేశ్వర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా సీహెచ్ భాగ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాన్ అలాటీ సభ్యులకు ఇండ్ల స్థలాలు ఇప్పించడమే తమ మొదటి లక్ష్యమని గోపరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యుడు డీ కమలాచార్య తదితరులు పాల్గొన్నారు.

'పిల్ బాట్'తో విప్లవాత్మక మార్పులు

ఏఐజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): 'పిల్‌బాట్ రోబో' టెక్నాలజీ జీర్ణవ్యవస్థ వ్యాధుల నిర్ధారణలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నదని ఏఐజీ దవాఖాన చైర్మన్ డాక్టర్ డీ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన 'ఎండియాట్' సహకారంతో అభివృద్ధి చేసిన ఈ అత్యాధునిక రిమోట్ కంట్రోల్డ్ రోబోటిక్ క్యాప్సూల్ 'పిల్‌బాట్'ను గురువారం గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానలో మాయో క్లినిక్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వివేక్ కుంబారి, ఎండియాట్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ అలెక్స్ ల్యూబ్కేతో కలిసి ప్రదర్శించి దాని గురించి వివరించారు. రోబోటిక్ క్యాప్సూల్ ఎండోస్కోపీ టెక్నాలజీతో రోగనిర్ధారణ ఖర్చును తగ్గించడమే కాకుండా రోగి సంరక్షణను మెరుగుపర్చవచ్చని తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

టెండరు ప్రకటన నెం:CRS-E-25-24-25

దిగువ తెలిపిన టెండరు నెం.కు సంబంధించి, దిగువ తెలిపిన ప్రకారం ముగింపు తేదీన 15.00 గం.ల వరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **Dy.CME/CRS/TPTY** వారు ఇ-టెండర్లు కోరుచున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/సవరించిన బిడ్లను ముగింపు తేదీ, సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. ఏదైనా అందిన అట్టి మాన్యువల్ ఆఫర్ పరిశీలించబడదు.

క్ర.సం.1, పని వివరణ: టెండరు నెం: CRS-E-25-24-25, 24 నెలల కాలానికి క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి వద్ద ICF నాన్-ఏసి ఎలక్ట్రికల్ రీవైరింగ్ ఏర్పాటు. **సుమారు వ్యయం (రూ.లలో):** 1,22,76,279/-, **బిడ్ సెక్యూరిటీ (రూ.లలో):** 2,11,400/-, **పూర్తిచేయు కాలము:** 24 నెలలు, **ముగింపు తేది:** 07-01-2025న 11.00 గం. వరకు.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు చూచుటకు నోటీసు బోర్డు ప్రదేశం: అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యాలయం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి.

తదుపరి టెండర్ నిబంధనలు/వివరాలు(టెండర్ డాక్యుమెంట్‌లో లభిస్తాయి) మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్, సవరణ కొరకు మా వెబ్‌సైట్ https://www.ireps.gov.inను దర్శించండి.

అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ CRS, తిరుపతి.

PUB/1260/24

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నెం. N/E.29/ TrD/ Tender/18/2024-25, తేది: 18-12-2024 & N/E.29/TrD/Tender/ 19/2024-25, తేది: 18-12-2024

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.01.టెండర్ నెం:N/E.29/TrD/Tender/ 18/2024-25, **పని వివరణ:**పూర్ణ-అకోల లైన్ నుండి మన్మాడ్-సికింద్రాబాద్ లైన్ వరకు కనెక్ట్ చేయుటకు పూర్ణ జంక్షన్ వద్ద బైపాస్ లైన్ కొరకు ప్రస్తుతమున్న SCADA మోడిఫికేషన్‌తో సహా కొత్త SSP ఏర్పాటుతో కలిపి 25 KV AC OHE డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించుట. **పూర్తిచేయు కాలం:** 1 సంవత్సరం, **సుమారు విలువ:** రూ. 3,11,87,811.36, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 3,05,900/-.

క్ర.సం.02. టెండర్ నెం: N/E.29/TrD/Tender/19/ 2024-25, **పని వివరణ:**NSL-TR స్టేషన్ల మధ్య కి.మీ. 30/1-2 వద్ద కాపలా గల LC No.11 & కి.మీ. 32/0-1 వద్ద LC No.13కు బదులుగా RUB ప్రతిపాదిత నిర్మాణం. **పూర్తిచేయు కాలం:** 6 నెలలు, **సుమారు విలువ:** రూ.16,13,638.00/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ.32,280.00.

ముగింపు తేది: 15-01-2025 న 15.00 గం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్/నాందెడ్

PUB/1261/24

ఇ-టెండర్ నోటీస్ నెం.27-2024 తేది: 19-12-2024

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్‌డివిజనల్ ఇంజినీర్/కోఆర్డినేషన్/గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేది మరియు సమయం: 16-01-2025న 15.00 గం.

క్ర.సం.01, టెండర్ నెం.Engg-GTL-Co-ord-1748, పని వివరణ: **జోనల్ పీస్ వర్క్ కాంట్రాక్ట్:** ADEN/SW/GTL సబ్‌డివిజన్‌లో SSE/WORKS/ WATER WORKS/GUNTAKAL పరిధిలో గుంతకల్ (వెస్ట్) సమీపాన జోన్ వాటరింగ్ అరేంజిమెంట్స్ (గుంతకల్ నుండి నక్కనదొడ్డి) సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో, 01.07.2024 నుండి 30.06.2025 వరకు కాలానికి పనులు అమలు చేయుట. **ప్రకటిత విలువ:** రూ.39,79,999.69, **బయానా:** రూ.79,600.00.

క్ర.సం.02, టెండర్ నెం.Engg-GTL-Co-ord-1749, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: రేణిగుంట (RU)- గూడూరు (GDR) సెక్షన్‌లో రాచగున్నె (RCG) వద్ద కామన్ లూప్ & షంటింగ్ నెక్ కొరకు క్రాస్‌ఓవర్స్. **ప్రకటిత విలువ:** రూ. 7,57,38,678.19 **బయానా:** రూ.5,28,700.00.

ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును

డివిజినల్ రైల్వే మేనేజర్, పనులు, గుంతకల్

A1612 PUB/1262/24

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

పేదలవి కూల్చేశారు.. ఎమ్మెల్యేని వదిలేశారు!

- మైలార్‌దేవ్‌పల్లిలో పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు
- పేదోళ్ల వ్యాపార సముదాయాలు ఆగమేఘాల మీద కూల్చివేత
- దుర్గానగర్ చౌరస్తాలో రోడ్డును ఆక్రమించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్
- ఎమ్మెల్యేకో న్యాయం.. పేదోడికో న్యాయమా? : చిరువ్యాపారులు

లక్ష్మీనగర్‌కాలనీకి వెళ్లే రహదారిలో పుట్‌పాత్‌ను ఆక్రమించి నిర్మించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నివాసం

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19: అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. రాజేంద్రనగర్ మైలార్‌దేవ్‌పల్లిలో పుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపులో భాగంగా పేదోళ్ల వ్యాపార సముదాయ నిర్మాణాలను ఆగమేఘాల మీద కూల్చేసిన అధికారులు, ఆ పక్కనే ఉన్న ఎమ్మెల్యే టీ ప్రకాశ్‌గౌడ్‌కు చెందిన అక్రమ నిర్మాణాలను వదిలేశారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఏ లాభాపేక్షతో ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలను వదిలేశారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యేకో న్యాయం.. పేదోడికో న్యాయమా? అని చిరువ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది పేదలు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, దుర్గానగర్‌చౌరస్తా ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా చిన్న చిన్న వ్యాపారాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. కనీసం ఒక్కరోజు సమయం ఇవ్వకుండానే పేదల వ్యాపార సముదాయాలను పూర్తిగా నేలమట్టం చేశారు. అయితే, అధికార పార్టీ ఎమ్మెల్యే టీ ప్రకాశ్‌గౌడ్ తన నివాసాన్ని దుర్గానగర్ చౌరస్తాలో రోడ్డు సగానికి ఆక్రమించి నిర్మించారనే ఆరోపణలున్నాయి. అంతేకాకుండా, ఆయన వ్యాపార కేంద్రాలు మొత్తం రోడ్డును ఆక్రమించుకుని కొనసాగుతున్నాయి. దీంతో ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతున్నది. అయినప్పటికీ, జీహెచ్ఎంసీ అధికారులు ఎమ్మెల్యేకు సంబంధించిన ఆక్రమణల జోలికి వెళ్లకపోవడంపై విమర్శలొస్తున్నాయి.

ఒత్తిళ్ల నేపథ్యంలోనే మిన్నకుండిన అధికారులు

దుర్గానగర్‌చౌరస్తా-లక్ష్మీగూడ-వాంబేకాలనీ రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. కొందరు తమ స్థలాలను మించి ముందుకొచ్చి రోడ్డుపైనే నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. లక్ష్మీగూడ, వాంబేకాలనీ మీదుగా ప్రయాణించే వాహనాదారులు ఈ దారి గుండా వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో పేద ప్రజలతోపాటు అధికార పార్టీకి చెందిన బడా నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ ఇష్టానుసారంగా రోడ్లను ఆక్రమించి నిర్మాణాలను చేపట్టారు. వీరిని ప్రశ్నించే అధికారులు లేకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తమ అక్రమ నిర్మాణాల జోలికి రాకుండా అధికారులపై ఒత్తిడి ప్రయోగిస్తున్నారు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

యూరియా కోసం బారులు

రోజుల తరబడి తిరుగుతున్నా దొరకడం లేదని రైతుల ఆవేదన

చెన్నారావుపేట, డిసెంబర్ 19: యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ సహకార సంఘం వద్ద మంగళవారం క్యూకట్టారు. మక్కజొన్న పంటకు యూరియా కావాలని రోజుల తరబడి తిరుగుతున్నా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. యూరియా వేస్తేనే దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పుడే కొరత ఉంటే మరికొద్ది రోజుల్లో వరి నాట్లు మొదలైతే ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

నారాయణపేట జిల్లా వాసునగర్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను అడ్డుకుంటున్న కర్ణాటక రైతులు

సరిహద్దులో కొనుగోళ్ల పంచాయితీ

- తెలంగాణ ధాన్యం రావద్దంటూ కర్ణాటక చెక్‌పోస్ట్ వద్ద వాహనాల నిలిపివేత
- తిప్పి పంపిన ఆ రాష్ట్ర రైతులు

మాగనూరు/కృష్ణ, డిసెంబర్ 19 : తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం కారణంగా రైతుల మధ్య ధాన్యం కొనుగోళ్ల పంచాయితీ నడుస్తున్నది. కొద్దిరోజులుగా కర్ణాటక ధాన్యాన్ని తెలంగాణలో అమ్మకానికి తీసుకురాగా.. అధికారులు, పోలీసులు బార్డర్ చెక్‌పోస్ట్‌ల వద్ద వాహనాలను అడ్డుకుని వెనక్కి పంపిస్తున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులు గురువారం కర్ణాటకలోని రాయిచూరుకు ధాన్యం లోడుతో వెళ్తున్న వాహనాలను నారాయణపేట జిల్లా కృష్ణ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద కర్ణాటక రైతులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ధాన్యాన్ని కర్ణాటకలో అమ్ముకునేందుకు వీల్లేదంటూ గురువారం ఉదయం 7 గంటలకు 60 నుంచి 70 ట్రాక్టర్లు, ఇతర వాహనాలను కృష్ణ మండలం వాసునగర్ చెక్‌పోస్ట్ వద్ద దాదాపు 150 మంది రైతులు అడ్డుకున్నారు. తమ ధాన్యాన్ని తెలంగాణలో అనుమతిస్తే.. తెలంగాణ వాహనాలను కర్ణాటకలోకి పంపిస్తామని రైతులు స్పష్టం చేశారు. మధ్యాహ్నం 12:30 వరకు ఏ ఒక్క అధికారి కూడా సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రాకపోవడంతో రైతులు నిరాశతో వెనుదిరిగారు.

మరో గురుకుల విద్యార్థికి పాముకాటు

- కోరుట్ల దవాఖానలో చికిత్స
- బుధవారమే ఓ విద్యార్థికి కాటు
- వరుస ఘటనలతో ఆందోళన

మెట్‌పల్లిలోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 19 : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో మరో విద్యార్థి పాముకాటుకు గురయ్యాడు. బుధవారం ఓ విద్యార్థికి పాముకాటు వేయగా, తాజాగా గురువారం ఉదయం మరో విద్యార్థిని పాము కాటేసింది. కోరుట్లకు చెందిన బోడ అశ్విత్ పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం నిద్రలేచిన విద్యార్థికి కుడి అరచేయి, కుడికాలిపై కాట్లు ఉండటంతోపాటు దురద అనిపించడంతో తోటి విద్యార్థులకు, ప్రిన్సిపాల్‌కు తెలిపాడు. వెంటనే కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో ప్రాథమిక చికిత్స అనంతరం ప్రైవేటు దవాఖానకు తరలించి వైద్యం అందిస్తున్నారు. కాగా, బుధవారం ఓంకార్ అఖిల్ సైతం పాముకాటుతో అస్వస్థతకు గురై కోరుట్లలోని ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఇద్దరు ఒకే గదిలో నిద్రించిన 8వ తరగతి విద్యార్థులు వరుసగా పాముకాటుకు గురై అస్వస్థతకు గురవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్ సత్యప్రసాద్ గురుకుల పాఠశాలను సందర్శించి ఆవరణలో గుంతలను పూడ్చడంతోపాటు పిచ్చి మొక్కలను తొలగించాలని ఆర్డీవో శ్రీనివాస్‌ను ఆదేశించారు. డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థులు గుర్తు తెలియని విషపురుగు కాటుతో అస్వస్థతకు గురయ్యారని, కోరుట్లలోని ప్రైవేటు దవాఖానల్లో చికిత్స అందిస్తున్నామని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు తెలిపారు.

తల్లిదండ్రుల రాస్తారోకో

విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసి గురువారం వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పెద్దాపూర్ గురుకులానికి చేరుకుని ఆర్డీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మాధవీలతను నిలదీశారు. ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. గతంలోనూ ఇద్దరు మరణించినా ఎందుకు జాగ్రత్తలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అనంతరం మారుతీనగర్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగారు. కాగా ప్రిన్సిపాల్ మాధవీలతను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

సర్వేల్ గురుకులం ప్రిన్సిపాల్ సస్పెన్షన్

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 19 : విద్యార్థిపై జావ పడి గాయపడిన ఘటనలో సర్వేల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను యాదాద్రి కలెక్టర్ గురువారం సస్పెండ్ చేశారు. బుధవారం ఎనిమిదో తరగతి విద్యార్థి శివరాత్రి సామెల్‌తోపాటు మరికొందరితో రాగి జావ సర్వ్ చేయించారు. గిన్నె జారి కాళ్లపై పడటంతో సామెల్ తీవ్ర గాయాలపాలై హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటనకు బాధ్యులైన ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లును కలెక్టర్ హనుమంతురావు సస్పెండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు ధర్నాకు దిగారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న సామెల్‌ను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు.

గురుకులంలో ఫుడ్ పాయిజన్

33 మందికి వాంతులు, విరేచనాలు
ఘట్‌కేసర్ దవాఖానకు తరలింపు
9 మంది బాలికలకు తీవ్ర అస్వస్థత

ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న గురుకుల విద్యార్థినులు

ఘట్‌కేసర్ రూరల్/మేడ్చల్, డిసెంబర్ 19: కలుషితాహారం కారణంగా 33 మంది మైనార్టీ గురుకుల విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. కడుపునొప్పి, వాంతులు కావడంతో వారిని దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో 9 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాగారంలోని తెలంగాణ సాంఘిక, సంక్షేమ మైనార్టీ గురుకుల పాఠశాల (మల్కాజిగిరి)కు చెందిన విద్యార్థినులు గురువారం మధ్యాహ్నం భోజనం చేశారు. సాయంత్రం అల్పాహారం సమయంలో కొందరు విద్యార్థినులకు వాంతులు, విరేచనాలు అవుతున్నట్టు ప్రిన్సిపాల్ స్వప్నకు తెలిపారు. సదరు విద్యార్థినులను ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు తరలించేందుకు యత్నిస్తుండగా, మరికొందరు కడుపునొప్పితో ఇబ్బందులు పడ్డారు. దీంతో 33 మందిని ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విద్యార్థినులకు అక్కడి వైద్యులు వెంటనే చికిత్స అందించారు. వారిలో 9 మంది తీవ్ర అస్వస్థతకు గురవడంతో దవాఖానలో చేర్చుకొని ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. మిగతా విద్యార్థినులకు చికిత్స అందించి తీసుకువెళ్లవచ్చని వైద్యులు సూచించారు. ఇదిలావుండగా, విషయం తెలిసిన జిల్లా వైద్యాధికారి రఘునాథ్ స్వామి దవాఖానకు చెరుకుని విద్యార్థినుల పరిస్థితిపై ఆరా తీశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర మహాత్మా జ్యోతిబాపూలే బాలికల వసతి గృహంలో ఐదుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచి గాయపరిచిన ఘటనను మరవక ముందే నాగారంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. కీసర ఘటనతో అధికారులు అప్రమత్తం కాకపోవడంతో మరో ఘటన పునరావృతం అయింది. నాగారంలో ఫుడ్ పాయిజన్ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లలకు పరిశుభ్రమైన ఆహారం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తుతున్నారు.

మార్చి 21 నుంచి 'పది' పరీక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): వచ్చే ఏడాది మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను ఎస్సెస్సీ బోర్డు అధికారులు గురువారం విడుదల చేశారు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి.

పరీక్షల షెడ్యూల్

- మార్చి 21- ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు)
- మార్చి 22- సెకండ్ లాంగ్వేజ్ (హిందీ)
- మార్చి 24- థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లిష్)
- మార్చి 26- గణితం
- మార్చి 28- సైన్స్ పార్ట్-1 (ఫిజికల్ సైన్స్)
- మార్చి 29- సైన్స్ పార్ట్-2 (బయోలాజికల్ సైన్స్)
- ఏప్రిల్ 02- సోషల్ స్టడీస్
- ఏప్రిల్ 03- ఓఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1
- ఏప్రిల్ 04- ఓఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2

కర్నాటకకు 16టీఎంసీల కేటాయింపు తగదు

హైదరాబాద్, డిసెంబర్19 (నమస్తే తెలంగాణ): జూరాలకు వరద ప్రవాహంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో గోదావరి కావేరి రివర్ లింక్ ప్రాజెక్టులో కర్నాటకకు 16టీఎంసీలు కేటాయించడం తగదని తెలంగాణ సర్కారు వెల్లడించింది. ఢిల్లీలో కేంద్రజలశక్తిశాఖ ఆధ్వర్యంలో ఎన్‌డబ్ల్యూడీఏ 38వ వార్షిక సమావేశం గురువారం నిర్వహించారు. లింక్ ప్రాజెక్టులో తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని, లింక్‌ద్వారా తరలించే 148 టీఎంసీల్లో 50శాతం అంటే 74టీఎంసీలను తమకే కేటాయించాలని అధికారులు నొక్కిచెప్పారు. కృష్ణాబేసిన్ అవతలికి ఏపీ కృష్ణా జలాలను పెద్దమొత్తంలో మళ్లిస్తున్న నేపథ్యంలో మరింత లోటు ఏర్పడుతున్నదని తెలిపారు. మరోవైపు తెలంగాణలోని కృష్ణా పరీవాహకంలో అనేక కరువు పీడిత ప్రాంతాలు ఉన్నాయని, వాటికి భరోసా ఇవ్వాల్సిన అవసరమున్నదని తెలిపారు. సీఆర్ పాటిల్, కేంద్రజలశక్తిశాఖ కార్యదర్శి దేబార్ శ్రీ ముఖర్జీ, ఎన్‌డబ్ల్యూడీఏ డీజీ బాలేశ్వర్ ఠాకూర్ పాల్గొన్నారు.

ఆదేశాలు అమలుచేసే తీరిక లేదా?

- ఫిర్యాదులతో ప్రజలు కోర్టుకు వస్తున్నారు
- జీహెచ్ఎంసీ అధికారులపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. న్యాయస్థానాలు ఉత్తర్వులు ఇస్తేనే అధికారులు పని చేస్తున్నారని మండిపడింది. ప్రజల ఫిర్యాదులను అధికారులు పరిష్కరించడం లేదంటూ ఎంతోమంది కోర్టులకు వస్తున్నారని తెలిపింది. ఆ తర్వాత కోర్టులు ఆదేశించినా అమలు చేసే తీరిక అధికారులకు ఉన్నట్టు లేదని మండిపడింది. తమవద్దనే కోర్టుధిక్కరణ కేసులు 110 వరకు ఉన్నాయంటే అధికారుల పనితీరు ఎంత అధ్వానంగా ఉన్నదో అర్థమవుతున్నదని ఘాటుగా వ్యాఖ్యానించింది. తీర్పు అమలు చేయలేనిపక్షంలో అందుకు కారణాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసి కోర్టు నుంచి అనుమతి పొందాలని హితవు చెప్పింది. సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, డిప్యూటీ కమిషనర్లు మీటింగ్ నిర్వహించి ఒక నిర్ణయానికి వస్తే కేసులు వీగిపోవని, రివ్యూ మీటింగ్‌లు నిర్వహించి వాళ్ల నుంచి జీహెచ్ఎంసీ కమిషనర్ సూచనలు పొందాలని సూచించింది. టోలిచౌకీలో దుకాణం ముందు మెట్లను కూల్చివేయడాన్ని సవాల్ చేస్తూ ఆరిఫ్‌అబ్దుల్‌సర్దార్ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ గురువారం విచారణ జరిపారు. గతంలో ఆదేశించిన మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ కే ఇలంబరితి స్వయంగా హైకోర్టు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కమిషనర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. 'జీహెచ్ఎం సీ అధికారులు ఉన్నది ఆస్తి పన్ను వసూలుకు మాత్రమేనన్న భావన ప్రజల్లో రానివ్వొద్దు. రోజురోజుకు మీపై వారిలో విశ్వాసం కోల్పోకుండా చూసుకోండి. కోర్టులకు రావాల్సిన పరిస్థితులు తెచ్చుకోవద్దు. ' అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. టోలీచౌకి నిర్మాణంపై జనవరి 22 లోగా నివేదిక ఇవ్వాలని కమిషనర్‌ను ఆదేశించారు. విచారణను జనవరి 22కు వాయిదా వేశారు.

మర్రి నిర్మించిన తిమ్మాజిపేట పాఠశాలకు అవార్డు



నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల జిల్లాస్థాయిలో బెస్ట్ స్కూల్‌గా ఎంపికైంది. హైదరాబాద్‌కు చెందిన బిజీటీవీ అనే సంస్థ మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య, భవనం ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డుకు ఎంపిక చేసింది. మర్రి జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంజేఆర్ ట్రస్టు ద్వారా సుమారు రూ.3 కోట్లతో ఈ పాఠశాల భవనాన్ని పునర్నిర్మించారు. - తిమ్మాజిపేట

హైదరాబాద్‌లో ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహం

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థలం మంజూరు చేయడానికి అంగీకరించిన సీఎం రేవంత్‌కి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలో విగ్రహం ప్రతిష్ఠాపన, ఎన్టీఆర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలం కేటాయించడానికి సీఎం అంగీకరించారని లిటరేచర్ కమిటీ ప్రతినిధులు టీడీ జనార్దన్, ఎన్టీఆర్ కుమారుడు మోహనకృష్ణ తెలిపారు.

అపార్ట్‌మెంట్‌లోకి హైడ్రా

మొదటిపేజీ తరువాయి...

తొలగించారు. మున్సిపాలిటీ, హెచ్ఎండీఏ అధికారులు కేవలం నోటీసులకే పరిమితం కావడంతో, బిల్డర్ ఈ నివాసిత భవనాన్ని వ్యాపార కేంద్రంగా మార్చి విక్రయాలు జరుపుతున్నారంటూ స్థానిక ప్రజలు కొందరు హైడ్రాను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఈ నిర్మాణాలను కూల్చివేయాలంటూ స్థానిక మున్సిపాలిటీ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేతలకు రావడంతో స్థానికంగా కలకలం రేగింది. హైడ్రా, మున్సిపల్, పోలీసు సిబ్బంది అపార్ట్‌మెంట్‌లోని పలువురు నిలువరించే ప్రయత్నం చేశారు. వారి అభ్యర్థనలను లెక్కచేయని అధికారులు పోలీసుల సహకారంతో రెండు జేసీబీలతో షట్టర్లను ధ్వంసం చేశారు. దీంతో మున్సిపల్, హైడ్రా అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తహసీల్దార్ చెప్పాల్సింది.. కాంగ్రెస్ నేత చెప్పేశాడు

- అజంజాహి భూమిపై కాంగ్రెస్ నేత కొండా మురళి ప్రెస్‌మీట్
- కార్మిక భవన్ జాగ కబ్జా ఆరోపణల విచారణపై వివరణ
- పక్కన కూర్చుకున్న వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్

మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత మురళీధర్‌రావుతో పాటు తహసీల్దార్ ఇక్బాల్

వరంగల్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికార పార్టీ నేతల పెత్తనం బాగా పెరిగిపోతున్నది. అధికారులు కాంగ్రెస్ నేతలకు అన్ని రకాలుగా సాగిలాపడినట్టు కన్పిస్తున్నది. వరంగల్‌లోని అజంజాహి మిల్లు కార్మిక భవన్ భూమి కబ్జా వ్యవహారంలో మంత్రి సురేఖ భర్త కొండా మురళీధర్‌రావు వివరణ ఇచ్చేందుకు గురువారం ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నేత కొండా మురళి పక్కనే కూర్చుని ఆయన అడిగిన వాటిని సమాధానమిచ్చారు. కొండా మురళికి వచ్చిన సందేహాల గురించి ఆయన చెవిలో చెప్తూ ఉన్నారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కొన్నిసార్లు తహసీల్దార్‌కు కొండా మురళి సూచించారు. భూకబ్జా వ్యవహారంపై విచారణ నిర్వహించే హోదాలో ఉన్న తహసీల్దార్ కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ నేతతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొనడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి కొండా సురేఖ సొంత నియోజకవర్గం వరంగల్ తూర్పు సెగ్మెంట్‌లో ఇప్పటికే పోలీసు అధికారులు కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టుగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ అధికారులు సైతం ఇంత కంటే ఎక్కువగా అధికార పార్టీ నేతలకు విధేయులుగా ఉంటున్నారు.

కార్మికులకే చెందాలి: కొండా మురళి

అజంజాహి మిల్లు కార్మికుల యూనియన్ భవనం పేద కార్మికులకే చెందే విధంగా చేస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు తెలిపారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మురళీధర్‌రావు గురువారం మీడియాతో మాట్లాడారు. మిల్లు భూముల జోలికి వెళ్లిన వారంతా నష్టపోతారని చెప్పారు. ప్రైవేటు కాంప్లెక్స్ నిర్మాణ పనులను నిలిపివేయాలని వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్‌ను ఆదేశించినట్టు తెలిపారు. కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. 40 ఏండ్ల రాజకీయ జీవితంలో భూములు కబ్జాలకు పాల్పడలేదని చెప్పారు. కాసం ఓం నమశివాయ అనే వ్యక్తి షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానిస్తే శంకుస్థాపనకు వెళ్లానని వివరణ ఇచ్చారు. తాను ఎప్పుడూ కార్మికుల పక్షానే ఉంటానని పేర్కొన్నారు. ఆ భూమిపై పూర్తి స్థాయిలో సర్వే చేయించి, కార్మికులకు ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని చెప్పారు. అవసరమైతే కార్మికులకు స్థలం కొనుగోలు చేసి భవనం నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు.

కార్మిక భవన్ కబ్జాకు బ్రేక్

- నిర్మాణాలపై యథాతథస్థితి
- వరంగల్ తహసీల్దార్ ఆదేశాలు

అజంజాహి మిల్లు కార్మిక భవన్ కబ్జా వ్యవహారంలో అధికారులు ఎట్టకేలకు చర్యలు మొదలుపెట్టారు. మంత్రి భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అండదండలతో ఓ ప్రైవేట్ వ్యాపారి అజంజాహి మిల్లు కార్మిక భవన్ కబ్జా కోసం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'అజంజాహి కార్మిక భవన్ కబ్జా'.. 'కబ్జాపై మౌనం' శీర్షికలతో వచ్చిన కథనాలపై అధికారులు స్పందించారు. వరంల్ కలెక్టర్ సత్య శారద ఆదేశాలతో వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ గురువారం కార్మిక భవన్ స్థలాన్ని పరిశీలించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని ఆదేశా లు జారీచేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కే సు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 75 ఏండ్లుగా కార్మికుల కోసం ఉన్న భవనం కబ్జాపై తహసీల్దార్ ఆదేశాలతో తాత్కాలికంగా అడ్డుకట్ట పడింది. కార్మిక భవనాన్ని కూల్చి వేసి అక్కడ ఓ వ్యాపారితో కలిసి కొండా మురళీధర్‌రావు ప్రైవేట్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ చేశారు. మిల్లు స్థలంలోని కూల్చివేతలు, కొత్త నిర్మాణాలపై బీఆర్ఎస్, సీపీఎం, ఎంసీపీఐ, సీపీఐ(ఎంఎల్), బీజేపీ నిరసన తెలిపింది. వరంగల్ కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

నమస్తే ఎఫెక్ట్